10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం 4 అక్టోబర్ 2024 పేజీలు 8




సీసీరోడ్డు వేయడానికి ముందు ఇలా మొదటి దశ పనులు.. ఫైల్.. 1

- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణం..
- ప్రభుత్వ భూమి కబ్జాలకు.. పంచాయతీరాజ్‌ని సంప్రదిస్తే సరి..! సీసీరోడ్డు సాంక్షన్ అయినట్టే..
- వార్తా కథనాలు వచ్చినా..! ఫిర్యాదు చేసినా..! పట్టించుకోని మేడ్చల్ జిల్లా కలెక్టర్..
- కబ్జాదారులకు దుండిగల్ తహశీల్దార్ సహకారం..! నోటీసులు ఇచ్చిన షెడ్డుపై నేటికీ చర్యలు శూన్యం..
- అక్రమార్జనకు అడ్డుపడుతున్నాడని భావించి విలేఖరిపై అక్రమంగా కేసు పెట్టిన తహశీల్దార్..
- కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..! తమ అధికారిని కాపాడేందుకే ప్రాధాన్యత..
- అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ.. బరితెగించి సీసీరోడ్డుకు యంత్రాంగం సహకారం..

# కబ్జాదారుల కోసం... సీసీరోడ్డు నిర్మాణం

## కమ్మ సేవా సమితికి.. కలెక్టర్ సేవా దృక్పథం..?
## ప్రభుత్వ భూమిలో.. పంచాయతీరాజ్ రోడ్డు..
## సర్కారు భూములు పరిరక్షిస్తున్నారా..? భక్షిస్తున్నారా..?

సీసీరోడ్డుకు మంజూరైన రూ.60 లక్షల ప్రభుత్వ నిధులు అవినీతి అధికారులు, ప్రజాప్రతినిధుల జేబుల్లోకి వెళ్తాయని..? రోడ్డు నిర్మాణానికి కబ్జాదారుల ఖజానా నుండి ఖర్చు చేశారని విమర్శలు వస్తున్నాయి..! 2021 లో 227 ప్రభుత్వ భూమిలోని ప్లాటు ఓనర్లుగా పిలువబడే కబ్జాదారుల నుండి.. కోర్టు ఖర్చుల కోసం, గజానికి రూ.100 చొప్పున కోట్లు వసూళ్ళు చేసిన విషయం తెలిసిందే.. అలాంటి వసూళ్ళతోనే ఇప్పుడు సీసీరోడ్డు నిర్మాణానికి ఖర్చు చేసి, అసలు నిధులు అవినీతి పరులకు లంచాలుగా ఇచ్చి నోర్లు మూయించినట్లు సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. జిల్లా యంత్రాంగం సామాన్యులను ఒకరకంగా..! బడా బాబులను (ధనికులను) ఒకరకంగా..! పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నట్లు బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమి కబ్జాదారులకు సీసీరోడ్డు నిర్మాణానికి సహకరించడంలోనే స్పష్టమవుతుంది.. రూ.2 వేలకోట్లు విలువైన సర్వే నెం.227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలపై అధికారుల నిర్లక్ష్యమా..? లేక బహిరంగంగా సహకరించడమా..? అంటూ విమర్శలు వస్తున్నాయి..! తహశీల్దార్, ఆర్డీవో, డిఆర్‌వో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ హోదాలు కేవలం అలంకార ప్రాయమే..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. బహుదూర్‌పల్లి సీసీరోడ్డు నిర్మాణంలో ఎవరి సహకారం ఎంతుంది..?

మాధవ్ పత్తి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 3:




4

బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం.. తాజాగా కమాన్.. 4వ దశలో..



3

ప్రభుత్వ భూమి కబ్జాదారులకు అందుబాటులో పంచాయతీరాజ్ నిధులు..3వ దశలో ఇలా..

-2లో

# వరి ధాన్యం కొనుగోళ్ళపై.. ముఖ్యమంత్రి వీడియో సమీక్ష..

## తెలంగాణ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్..

- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుండి మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు..
- ధాన్యం కొనుగోళ్ళు, డీఎస్సీ నియామకాలు రెండు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు..
- సన్నవడ్ల కొనుగోలుకు ప్రత్యేక సెంటర్ల ఏర్పాట్లు.. సన్నాలకు రూ.5 వందలు బోనస్..
- ప్రతి రోజు కలెక్టర్లు 2 గం. ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించాలి..
- ఐకెపి సెంటర్ల వద్ద ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సీఎం ఆదేశాలు..

-5 లో



# చెరువును ప్రైవేటు భూమిగా..! రికార్డులు తారుమారు..?

- కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్వే నెంబర్ 335 చెరువు కనుమరుగు..
- చెరువుతో పాటు.. అలీప్ నుండి మద్యాల చెరువుకు వచ్చే కట్టుకాలువను కబ్జాచేసిన కేటుగాళ్ళు..
- మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌కి, కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి బీజేపీ ఫిర్యాదు..
- 11-70 ఎకరాల చెరువు స్థలంలో ఎనిమిది ఎకరాలు ఆక్రమణపై అధికారుల నిర్లక్ష్యం..
- ధరణిలోని నిషేధిత జాబితా నుండి తొలగించి.. యధేచ్ఛగా బండరాళ్ళతో పూడ్చేస్తున్న వైనం..
- రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సౌజన్యంతో చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా..

-4 లో

# కబ్జాదారుల కోసం.. సీసీరోడ్డు నిర్మాణం..


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
బుధవారం 31 జూలై 2024 పేజీలు 8
కబ్జాదారుల కోసం...!
ప్రభుత్వ భూముల్లో పంచాయతీరాజ్ రోడ్లు..!
నేతల మెప్పుకోసం..! అధికారుల కృషి అభినందనీయం..
epaperpenpower.in
31 Jul 2024 - Page 1


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 పేజీలు 9
తప్పుడు సీసీరోడ్లకు...
పంచాయతీరాజ్ నిధులు
కబ్జాదారులకు కల్పతరువుగా మారిన పంచాయతీ రాజ్ "ఎస్‌డిఎఫ్-సీడీఎఫ్" నిధులు..
epaperpenpower.in
27 Sep 2024 - Page 1



ప్రభుత్వ స్థలంలో కబ్జాదారులకు సీసీరోడ్డు 2వ దశలో..సీసీరోడ్డు పూర్తి..


దుండిగల్ తహశీల్దార్ నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డు 227 ప్రభుత్వ భూమిలో..




- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ భూముల భూ కబ్జాదారులకు..! పంచాయతీరాజ్ శాఖ "కల్పతరువు"గా మారింది..! అక్రమాలు సక్రమం చేసేందుకు పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక నిధులు కేటాయించి కబ్జాదారులను ప్రోత్సహించడం గమనార్హం.. ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకి సైట్ వెరిఫికేషన్ నుండి సీసీరోడ్డు నిర్మాణం వరకు లక్షల్లో చేతులు మారినట్లు బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి..ఇరవై ఏళ్ళుగా హైకోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు.. 2009లోనే రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్, 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు సర్కారు భూమిగానే నిర్ధారించారు.. జగన్మోహన్ ఐఏఎస్ ఇచ్చిన ప్రొసీడింగ్‌ను మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం అపహాస్యం చేశారు.. సర్కారు భూమిని కాపాడాల్సిన సంబంధిత అధికారుల సహకారం మితిమీరినదిగా చెప్పవచ్చు..! ప్రభుత్వ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడం గమనార్హం.. కాపాడమని కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదు.. 227 ప్రభుత్వ సర్వే నెంబర్ అయినప్పటికీ..! పంచాయతీరాజ్ అధికారులు ఆ విషయాన్ని దాచిపెట్టి చేతివాటం ప్రదర్శించినట్లు స్పష్టమవుతుంది.. స్థానిక తహశీల్దార్ కూడా సంబంధిత స్థలం ప్రభుత్వ భూమిగా కలెక్టర్‌కి నివేదిక పంపించలేదని ఓ ఉన్నతాధికారి స్పష్టం చేశారు..


**ఇప్పటికైనా బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాల ప్రజా ఆస్తులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు కాపాడాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.. ప్రభుత్వ భూమిలో కబ్జాదారులకి అక్రమ సీసీరోడ్డు ప్రపోజల్ నుండి, సైట్ వెరిఫికేషన్..! మరియు 227 ప్రభుత్వ భూమిలో గాయత్రి నగర్ ఉందని చూపించకుండానే..! కలెక్టర్‌ని తప్పుదోవ పట్టించే విధంగా.. నిధుల మంజూరుకు కారణమైన పంచాయతీరాజ్ శాఖ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని..! ప్రభుత్వ భూమి అని తెలిసినప్పటికీ..! స్థానిక దుండిగల్ తహశీల్దార్ నిర్లక్ష్యం వహిస్తూ, కబ్జాదారులకు సహకరించడానికే సీసీరోడ్డుని అడ్డుకోకుండా..! కబ్జాదారులను ప్రోత్సహించే విధంగా విధులు నిర్వర్తించడంపై జిల్లా కలెక్టర్ గౌతమ్ విచారణ జరిపి చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు..**

## కమ్మ సేవా సమితి కళ్యాణ మండపానికి.. కలెక్టర్ సేవా దృక్పథం..

స్థానిక అధికారులైనా..!జిల్లా ఉన్నతాధికారులైనా..! ప్రభుత్వ భూముల కబ్జాలతో సీసీరోడ్లు వేయడంపై, కనీస అవగాహన లేకపోతే, ప్రాథమికంగా విచారణ చేపడతారు.. కానీ మేడ్చల్ జిల్లాలో అదంతా ఏమి ఉండదు.. కబ్జాదారులకు సహకరించేందుకే ప్రభుత్వ అధికారులు అన్న తీరుగా వ్యవహరిస్తున్నారు.. బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి అంటూనే..! అదే స్థలం కబ్జాతో అక్రమ నిర్మాణాలలో ఒకటైన "కమ్మ సేవా సమితి కళ్యాణ మండపానికి..! పంచాయతీరాజ్ ఎస్‌డిఎఫ్ నిధులతో సీసీరోడ్డు వేయడానికి అధికారులు బరితెగించి సహకరిస్తున్నారు.. అధికారులకు సర్వ అధికారం ఉందనే అహంతో..! కబ్జాదారులకు సహకరిస్తున్నారని వార్తలు రాసిన విలేఖరిపై కేసుపెట్టడం అవినీతి అధికారులకు నిదర్శనం.. "పెన్ పవర్" దినపత్రికలో 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణంపై వార్తా కథనంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. "కమ్మ సేవా సమితి కళ్యాణ మండపానికి.. కలెక్టర్ సేవా దృక్పథంతో.. పట్టించుకోవడం లేదని, కలెక్టర్ మౌనం ప్రభుత్వ భూములకు గండంగా తయారవుతుందని పలువురు విమర్శిస్తున్నారు..

## పంచాయతీరాజ్ నిధులు పక్కదారి..? అధికారుల చేతివాటమే..?

2023 ఏప్రిల్ 29న పంచాయతీరాజ్ శాఖ నుండి ఎస్‌డిఎఫ్ నిధుల కేటాయింపులో అధికారుల చేతివాటమే కనిపిస్తుంది.. సంబంధిత శాఖ కేవలం ఇలాంటి తప్పుడు రోడ్ల నిర్మాణం కోసమే అన్నట్లుగా స్పష్టతను ఇస్తుంది..! గుంపులో గోవిందా అన్న చందంగా "57 నియోజకవర్గం అభివృద్ధి పనులకు, స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు రూ.10.5 కోట్లు కేటాయించారు.. అందులో భాగంగా, ఇంతకు ముందున్న కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించి ఈ ప్రొసీడింగ్‌లో సీరియల్ నెంబర్ (31)లో కేవలం "ప్లాట్ నెంబర్ 193, గాయత్రి నగర్‌గా తెలిపిన పంచాయతీరాజ్ అధికారులు.. సర్వే నెం.227 ప్రభుత్వ భూమిగా చూపించకపోవడం".. అవినీతి అధికారులకి నిదర్శనం.. ఇందుకు భారీగా ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. రూ.60 లక్షలు (ఎస్‌డిఎఫ్) స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు పక్కదారి పట్టించడం ఇంత సులభమా అంటూ ఎద్దేవా చేసేవారు లేకపోలేదు..


GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2khy show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.


| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq.yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలుగా, తెలుపుతూ తహశీల్దార్ నోటీసు..


PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR (PLANNING): MEDCHAL-MALKAJGIRI
Present: Sri D. AMOY KUMAR, I.A.S.,

Proc. No. 787/SDF 2022-23/CM Assurances/2022 Dated: 29-04-2023

Sub:- SDF 2022-23 - Assurances of Hon'ble Chief Minister - Medchal-Malkajgiri District - Certain Developmental works proposed by Sri K.P. Vivekanand, Hon'ble MLA, Quthbullapur Assembly Constituency under SDF 2022-23 - According Administrative Sanction - Orders - Issued.

Ref:- 1. G.O.Rt.No. 295 Planning (VI) Dept., Dated: 07-10-2022.
2. Proposal of Sri K.P. Vivekananda, Hon'ble MLA, Quthbullapur Constituency Lr. No. Quthbullapur/SDF/CM-Assurance/135/2022-23, Dt: 17-10-2022.
3. Govt. Memo No. No. 2921/Plg.VI/2022, Dated: 23-03-2023.
4. T.O. Lr.No. 787/SDF 2022-23/CM Assurances/2022-1 Dated:01-04-2023.
5. The DPRE PR (PIU), Medchal-Malkajgiri Lr.No.T4/787/SDF 2022-23/CM Assurances/Line Estimates, Dt: 13-04-23.

***

ORDER:

Vide G.O. in the reference 1st read above, the Government has accorded administrative sanction for an amount of Rs. 50.00 Crores (Rupees Fifty Crores only), @ Rs. 10.00 Crores (Rupees Ten Crores only), per each Assembly Constituencies of Medchal-Malkajgiri District, for taking up developmental works under the Scheme Special Development Fund (SDF) 2022-23 Assurances of the Hon'ble Chief Minister.

Vide reference 3rd cited, Sri K.P. Vivekanand, Hon'ble MLA, Quthbullapur Assembly Constituency has proposed total (57) developmental works under the funds of SDF 2022-23 Assurances of Hon'ble Chief Minister with an estimated cost of Rs. 100.00 Lakhs and requested to consider to accord administrative sanction under the funds of SDF 2022-23.

Vide reference 3rd cited, the Government has communicated the approved list of works to be taken up in (5) Assembly Constituencies under SDF 2022-23 and requested to arrange to ground the works through Executive Agencies concerned.

Vide this office reference 4th cited, the District Panchayath Raj Engineer, PR (PIU0, Medchal-Malkajgiri, has been requested to submit the Estimates for the total (57) developmental works, under SDF 2022-23 with an estimated cost of Rs. 100.00 Lakhs.

Vide references 5th cited, the DPRE PR (PIU), Medchal-Malkajgiri has submitted the Line Estimates for the above (57) developmental works under SDF 2022-23 with an estimated cost of Rs. 100.00 Lakhs.

..2


| Sl. No | Name of the Mandal / Municipality | Description of the works | Cat | Est. Cost (In Lakhs) | Execu Agen |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 28 | Dundigal-Gandimaisamma (M) | Construction of Under Ground drainage at Chaitanya Colony from Plot No.9 to 14, 24 to 29, 38 to 46 at Gagillapur Village, Dundigal Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | Gen. | 10.00 | |
| 29 | Dundigal-Gandimaisamma (M) | Laying of Under Ground Drainage from Srilatha (H) to Pochamma Temple in Survey No 214, Guntur Basthi , Gagilapur Village, Dundigal - Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | SC | 10.00 | |
| 30 | Dundigal-Gandimaisamma (M) | Laying of Under Ground Drainage from Yadaiah (H) to Laxmareddy (H) at Mallempet Village , Dundigal - Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | Gen. | 10.00 | |
| 31 | Dundigal-Gandimaisamma (M) | Laying of CC Road from Narsapur PWD Road to Plot No 193 Gayathri Nagar at Bhadurpally Village, Dundigal - Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | Gen. | 60.00 | |
| 32 | Dundigal-Gandimaisamma (M) | Laying of CC Road from Tara Naik house to Open plot at Dundigal Tanda-I, Dundigal village, Dundigal - Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | ST | 10.00 | |
| 33 | Dundigal-Gandimaisamma (M) | Laying of CC Road in ward No: 10 from Darmareddy (H) to Sanjeeva reddy (H) at Dommara Pochampally Village, Dundigal Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | Gen. | 10.00 | DPRE P (PIU), Medcha Malkajgi |
| 34 | Dundigal-Gandimaisamma (M) | Laying of under ground drainage from Sunitha (H) to Pochamma Temple in Survey No 214, Guntur basthi , Gagilapur Village, Dundigal - Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | SC | 10.00 | |
| 35 | Dundigal-Gandimaisamma (M) | Laying of CC Road from Gandimaisamma - Dundigal PR Road to Ranga Rao(H) at Lakshmi Ganapathi Colony at Dommara Pochampally Village, Dundigal - Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | Gen. | 10.00 | |
| 36 | Dundigal-Gandimaisamma (M) | Laying of CC Road from Medchal R&B Road to Satyam via mandal Complex and Stadium at Dommara Pochampally Village, Dundigal - Gandimaisamma Mandal, Quthbullapur Constituency. | Gen. | 10.00 | |

గుంపులో గోవిందా అన్నట్టు ప్రభుత్వ భూమిగా చూపించకుండానే..పిఆర్ నిధులు సాంక్షన్..

ప్రగతి నగర్ నుండి మద్యాల చెరువుకు వచ్చే కట్టుకాలువ కబ్జా..




మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌కి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నేతలు..



# చెరువును ప్రైవేటు భూమిగా..!
# రికార్డులు తారుమారు..?

## అధికారుల ఘనకార్యం.. మద్యాల చెరువు కబ్జాలో అధికారుల చేతివాటం..?

- కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్వే నెంబర్ 335 చెరువు కనుమరుగు..
- చెరువుతో పాటు.. అలీప్ నుండి మద్యాల చెరువుకు వచ్చే కట్టుకాలువను కబ్జాచేసిన కేటుగాళ్ళు..
- మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌కి, కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి బీజేపీ ఫిర్యాదు..
- 11-70 ఎకరాల చెరువు స్థలంలో ఎనిమిది ఎకరాలు ఆక్రమణపై అధికారుల నిర్లక్ష్యం..
- ధరణిలోని నిషేదిత జాబితా నుండి తొలగించి.. యధేచ్చగా బండరాళ్ళతో పూడ్చేస్తున్న వైనం..
- రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సౌజన్యంతో చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా..

కబ్జాదారులు.. కబ్జాదారులు.. అంటున్నారు కానీ..! నిజానికి అసలైన కబ్జాదారులు ఎవరు..? ప్రభుత్వ భూముల పరిరక్షణకై అధికారులుగా విధుల్లో ఉండి.. చర్యలు తీసుకోకుండా, ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులకు సహకరించే అవినీతి అధికారులే నిజమైన కబ్జాదారులు అంటూ..! సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. ప్రభుత్వ ఆస్తులు కాపాడ లేకపోగా..! చెరువులు, కట్టుకాలువల కబ్జాలని అధికారులు బహిరంగంగానే ప్రోత్సహిస్తున్నారు.. అందుకు నిదర్శనమే "ఆపరేషన్ హైడ్రా" రంగప్రవేశం.. అక్రమార్కులు లేక్‌సిటీని కాస్త "లేక్స్" లేని సిటీగా మార్చుతున్నారు.. చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత యంత్రాంగం కాసులు దండుకుని కామ్ అయి పోతున్నారు..


**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 3:**






కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి మద్యాల చెరువు కబ్జాపై ఫిర్యాదు..




మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం విలేజ్‌లో ప్రభుత్వ భూములే కాదు.. చెరువుల "కబ్జాలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.. గాజులరామారం సర్వే నెంబర్ 335లో 11-70 ఎకరాల ఎఫ్‌టిఎల్ బఫర్ విస్తీర్ణంతో ఉన్న చెరువును, ఎనిమిది ఎకరాలు ఆక్రమించుకొని, ప్రవేట్ పట్టా భూమిగా రికార్డులు తారుమారు చేసి.. క ఇటీవలే ధరణిలో నిషేధిత జాబితా నుంచి, తొలగించుకుని దర్జాగా మట్టి, బండరాళ్లతో పూడ్చి, ఫామ్ హౌస్‌లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతున్నప్పటికీ, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చర్య తీసుకోకపోవడతో..! బీజేపీ నేతల ఆధ్వర్యంలో ఆర్డీవో శ్యామ్ ప్రకాష్‌కి,కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వో మల్లికార్జున్‌కి బీజేపీ నేత ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా ఆకులసతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెంబర్ 335 మద్యాల చెరువు ఎనిమిది ఎకరాల కబ్జాపై ఫిర్యాదు చేస్తేనే తెలుసుకోలేని స్థితిలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఉండటం బాధాకరం..




## ఎనిమిది ఎకరాల చెరువు స్థలంలో మట్టినింపి కబ్జా..

మద్దెల చెరువు విస్తీర్ణం 11-70 ఎకరాలగా చూపుతూ 2017లో ఇరిగేషన్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు.. కానీ ఇటీవల ఈ చెరువు విస్తీర్ణంలో దాదాపు 8 ఎకరాల స్థలంలో మట్టితో పూడ్చివేసి కాంపౌండ్ వాల్ నిర్మాణాలు, షెడ్లు, చిన్న ఇండ్లు చేసుకుని దర్జాగా అనుభవిస్తున్నారని బీజేపీ నేత ఆకుల సతీష్ ఆరోపించారు.. చెరువు ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నారని అన్నారు..ఎనిమిది ఎకరాల మద్యాల చెరువు స్థలాన్ని ప్రైవేటు భూమిగా మార్చుకోవడమే కాకుండా, ధరణి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వద్ద 2024లో ప్రైవేటు భూమిగా చూపించుకోవడం అధికారుల సహకారం ఏమేరకు లభిస్తుందో గమనించవచ్చు.. నిషేధిత జాబితా నుంచి తొలగించుకొని చెరువు ఎఫ్.టి.ఎల్ ఆక్రమించుకున్న స్థలానికి నిర్మాణ అనుమతులు తీసుకోవడం గమనార్హం.. కొందరు కబ్జాదారులు, స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, గతంలో పనిచేసిన ఎమ్మార్వో సంజీవరావు సహకారంతో ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చేసుకున్నట్లు ఆరోపించారు.. నిషేధిత జాబితా నుంచి కూడా తొలగించి, వాల్టా యాక్ట్ 2002 ప్రకారం చట్ట విరుద్ధం అన్నారు.. తక్షణమే రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చెరువు ఆక్రమణలను కూల్చివేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.. మద్యాల చెరువు ఎఫ్‌టిఎల్ స్థలాన్ని ప్రైవేటు భూమిగా చూపించిన సంబంధిత తహశీల్దార్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు కోరారు.. అదేవిధంగా ప్రగతి నగర్ నుంచి మద్దెల చెరువుకు వచ్చే నాలా కబ్జా, మద్దెల చెరువు నుంచి పరికిచెరువు వేళ్లే నాల కబ్జాలపై అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని, అదేవిధంగా నాలాను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, మాధవరావు, శ్యామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోళ్ళపై.. ముఖ్యమంత్రి వీడియో సమీక్ష..

## తెలంగాణ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్..







కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుండి మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు..
- ధాన్యం కొనుగోళ్ళు, డిఎస్సీ నియామకాలు రెండు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు..
- సన్నవడ్ల కొనుగోలుకు ప్రత్యేక సెంటర్‌ల ఏర్పాట్లు.. సన్నాలకు రూ.5 వందలు బోనస్..
- ప్రతి రోజు కలెక్టర్‌లు 2 గం. ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించాలి..
- ఐకేపి సెంటర్‌ల వద్ద ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సీఎం ఆదేశాలు..

### కలెక్టరేట్‌లో కాల్ సెంటర్‌లు ఏర్పాటుకు ఆదేశాలు..

కొనుగోలు చేసిన ధ్యానం వెంటనే తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు కలెక్టర్లు రెండు గంటల పాటు, ధాన్యం కొనుగోళ్ళపై సమీక్ష నిర్వహించి, ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్ల పైన కాల్ సెంటర్ ఏర్పాటు చేసి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలో కి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 3:** సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు.. గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లురవాణ, బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు హాజరయ్యారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ధాన్యం కొనుగొలు, డిఎస్సీ నియామకాలు ఈ రెండు అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల ఐకేపీ సెంటర్లు ఉన్నాయని, అవసరమైన చోట కొత్త ఐకేపీ సెంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు.. రైతుల నుండి సన్నవడ్ల కొనుగోలుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, సన్నవడ్లకు రూ. 5 వందలు బోనస్‌గా ఇవ్వనున్నట్లు సీఎం తెలిపారు.. ఐకేపీ సెంటర్‌లకి సీరియల్ నెంబర్‌లు ఇవ్వాలని సూచించారు.. సన్నవడ్లపై ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సిఎం సూచించారు.. ఇంతకు ముందు మాదిరిగానే గోనె సంచుల కొరతరాకుండా, ముందుగానే గోనె సంచులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారులను ఇన్వాల్వ్ చేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు..

### కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలి..

కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్‌లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సిందేనని సిఎం స్పష్టం చేశారు. వడ్ల తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసేవారిని సహించవద్దని, అవసరమైతే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. రాష్ట్రంలో వంద శాతం రైతులు సన్నబియ్యం పండించేలా చొరవ చూపించాలని, వాతావరణ శాఖ నుంచి వచ్చే సూచనల ప్రకారం ఐకేపీ సెంటర్లలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు. డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిపికేషన్ 5వ తేదీ లోగా పూర్తి చేసి, దసరా పండగ ముందే డిఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అక్టోబర్ 9 నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేయాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి డిసిపి సురేష్, అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఈఓ విజయ కుమారి, వ్యవసాయ, పౌర సరఫరా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుండి మంత్రులు, అధికారులు..

## ఎస్ హెచ్ ఓ ను సన్మానించి న జె ఏ సి రాష్ట్ర నాయకులు




**కమాన్ పూర్ పెన్ పవర్:** పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరెట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పోలీస్ శాఖ నిర్వహించిన సర్వేలో బెస్ట్ సిటిజన్ సర్వీసెస్ విభాగంలో రాష్ట్ర మూడో ర్యాంక్ దక్కించుకుంది.పౌరులకు సత్వర సేవలు పరిష్కారానికి మొదలైన చర్యలు తీసుకుంటున్న ఉత్తమ పోలీస్ స్టేషన్ లో ఎంపిక ప్రక్రియను ఇటివలే పోలీస్ శాఖ చేపట్టినది ఇందు కోసం ఆన్లైన్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.ప్రజలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా బెస్ట్ సిటిజన్ సర్వీసెస్ విభాగంలో బెల్లంపల్లి వన్ టౌన్ కు మూడో ర్యాంక్ దక్కినది.రాష్ట్ర స్థాయి గుర్తింపు వచ్చేలా పౌరులకు సత్వర సేవలు అందించి బాధితుల సమస్యల పరిష్కారాలకు చర్యలు తీసుకున్న టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్యను తన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేసి అనంతరం సత్కరించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్స్ జె ఏ సి రాష్ట అధ్యక్షులు మంద రవి కుమార్, బెల్లంపల్లి త్రిసభ్య కమిటి మరియు ఆటో యూనియన్స్ జె ఏ సి రాష్ట అధికార ప్రతినిధి దార మధు, రాష్ట్ర నాయకులు మరియు బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి నీలారపు రవి, ఆటో యూనియన్స్ జె ఏ సి పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ కాసిపేట రాజయ్య, జిల్లా కన్వీనర్ రేణుకుంట్ల సురేష్, జె ఏ సి కరీంనగర్ జిల్లా నాయకులు మరియు కరీంనగర్ జిల్లా ఆటో సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల రాజేందర్, జిల్లా ఆటో సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శిలు మటం సాగర్, కొత్తూరి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు వాలుక రమేశ్ లు పాల్గొన్నారు.

## ఓసిపి 1. లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవ ప్రారంభం

**కమాన్ పూర్ పెన్ పవర్:** సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ పరిధిలోని ఓసిపి 1 లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి.శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఓసిపి వన్ సైట్ ఆఫీస్ లోని మైసమ్మ తల్లి దేవస్థానంలో గురువారం నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైన్నాయి ఈ కార్యక్రమానికి ఓసిపి వన్ ప్రాజెక్టు ఆఫీసర్ రాధాకృష్ణ గని మేనేజర్ ఉదయ హరిజన్ ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ భాస్కర్ ఆలయ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి మల్లారెడ్డి కృష్ణ ఏ ఐ టీ యు సి పిట్ సెక్రెటరీ డి టి రావు ఐ ఏ న్ టీ యు సి పిట్ సెక్రటరీ వెంకటస్వామి ప్రభాకర్ రెడ్డి జీటుకు శ్రీనివాస్ వేణుగోపాల్ గారు సంజీవ్ కుమార్ డివైపిఎం సునీల్ సంక్షేమ అధికారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేయించిన ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మంథని ¯ పెన్ పవర్:** మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కొలకని పద్మ బ్లడ్ ఇన్ఫెక్షన్ కి సంబంధించిన అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి రూ.2 లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. గురువారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు.రెండు లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు కొలకని పద్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**మంథని పెన్ పవర్:** గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.

ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు చేపట్టిన సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని



కలెక్టర్ తెలిపారు.

అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు, పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.

అనంతరం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల పంపిణీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే అమలు అవుతున్న తీరు , ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ తనిఖీలలో ముత్తారం తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 119 నియోజకవర్గాల్లో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం జరిగిన కుటుంబ గుర్తింపు మరియు కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం మాట్లాడుతూ గురువారం నుంచి 119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నాం. రేషన్ కార్డు కావాలని ప్రజలు పదేళ్లు చెప్పులరిగేలా తిరిగినా ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం స్పందించలేదు. ప్రతీ పేద వాడికి రేషన్ కార్డు అందించాలని మా ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు.

అందుకే ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేసి ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తున్నాం. కొంతమందికి రేషన్ కార్డుకి, ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు తేడా తెలియకపోవడం దురదృష్టకరం. సంక్షేమ పథకాల అమలు విషయంలో వివిధ శాఖల సమాచారమంతా ఒకే కార్డులో పొందుపరుస్తాం.. 30శాఖల సమాచారం ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ఒక్క క్లిక్ తో అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వన్ స్టేట్ వన్ కార్డు విధానంతో ప్రభుత్వం ముందుకెళుతోంది. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే ఈ విధానం.. మీ కుటుంబాలకు ఒక రక్షణ కవచంలా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుందని అన్నారు.అన్ని సంక్షేమ పథకాలు ఒకే కార్డు ద్వారా అందించనున్నాం. రేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇతర సంక్షేమ పథకాలన్నింటికీ ఈ కార్డు ఉపయోగపడుతుంది. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ కూడా పొందుపరుస్తాం. పేదలను ఆదుకునేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు. అమలులో సమస్యలు గుర్తించేందుకు ఇవాళ పైలట్ ప్రాజెక్టును చేపడుతున్నాం. పైలట్ ప్రాజెక్ట్ లో వచ్చే సమస్యల ఆధారంగా పరిష్కారాలతో ముందుకెళతాం. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఆర్డీవో స్థాయి అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమిస్తున్నాం. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే కుటుంబ పెద్దగా పొందుపరుస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే. వీటితో రాష్ట్రం నిండా మునిగింది. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళుతున్నాం. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కనోన్మెంట్ సమస్యలను పరిష్కరించలేదని అన్నారు.

మేం అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కోల్పోయింది. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారు.. అందుకే ప్రజలు మీ ఉద్యోగం ఊడగొట్టారు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టాం. హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టును తీసుకొస్తున్నాం. కిరాయి మనుషులతో మీరు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోంది. పదేళ్లు మీరు దోచుకున్న సొమ్ము మీ పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయి. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టండి. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పండి... ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదు. మూసీ మురికిలో బ్రతుకుతున్న పేదలకు ఇళ్లు ఇచ్చి, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. మీ ఫామ్ హౌస్ లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. కేటీఆర్ అక్రమంగా నిర్మించిన మీ ఫామ్ హౌజులు కూల్చాలా వద్దా? సబితమ్మ ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్ లు ఉన్నాయి.. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫామ్ హౌసులు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీ నది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది మీ పార్టీ నాయకులు కాదా..? 20 ఏళ్లు ప్రజల్లో తిరిగినవాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డు పెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్ లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇండ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ మోడీ దగ్గర నుంచి ఏం తీసుకొస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చెయ్యొద్దా ఈటెలా? కేటీఆర్, హరీష్ లు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటెల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటెలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇండ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళదాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవని అన్నారు.

బీఆరెస్, బీజేపీ నాయకులకు సూచన చేస్తున్నా... నగరంలో చెరువుల లెక్క, ఆక్రమణల లెక్క తీద్దాం రండి. వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయి. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకుపోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. నగరానికి మంచిభవిష్యత్ ను అందించేందుకే మా చర్యలు. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు అది చెప్పండి. మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వాళ్ళు పేదలకు ఏం చేద్దామో చెప్పండి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటెల రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా. ఇళ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపడలనుకోవడం తప్పా అని అడిగారు. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి సన్నాసుల కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవాళ్ళకే సంచుల గురించి తెలుస్తది. ఇండ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని అన్నారు.

# భార్య ను గొడ్డలితో నరికి చంపిన భర్త



**నంద్యాల పెన్ పవర్:** నంద్యాల జిల్లాలో దారుణం జరిగింది. కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు. తన భార్యను అత్యంత పాశవికంగా హతమార్చాడు ఓ భర్త. కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు తెలిపిన వివరాల మేరకు కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీపార్వతి (38), రామ్మోహన్ దంపతులు. వీరికి పెళ్లి జరిగి 19 సంవత్సరాలు అయింది ఇద్దరు పిల్లలు. త్రాగుడుకు బానిసగా మారి రామ్మోహన్, ప్రతి నిత్యం పుటుగా మద్యం సేవించి, ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులందరితో తరచుగా గొడవ దిగుతున్నాడు. చివరికి గత కొంతకాలంగా పార్వతి తల్లిదండ్రులతో కలిసి కనకాద్రి పల్లెలోనే ఉండింది. అయితే గత రాత్రి పూటుగా మద్యం సేవించిన కిరాతకుడు రామ్మోహన్ ఇంటికి వచ్చి భార్య లక్ష్మీపార్వతితో డబ్బులు విషయంలో ఘర్షణ పడ్డాడు. దీంతో మరింత ఆవేశానికి లోనైన రామ్మోహన్, రాత్రి నిద్రిస్తున్న భార్యను గొడ్డలితో తల భాగంపై విచక్షణా రహితంగా నరికి దారుణ హత్య చేశాడు. ఘటన స్థలంలోనే ఆమె మృతి చెందింది. అనంతరం భర్త అక్కడి నుంచి జారుకున్నాడు. మహిళ హత్య సమాచారం తెలుసుకున్న కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న రామ్మోహన్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఫార్మాలో ఒక్క రైతును నష్టపోనివ్వం



**రంగారెడ్డి పెన్ పవర్:** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫార్మా సిటీలో భూములు కోల్పోయిన రైతులకు అందరికీ న్యాయం చేస్తామని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. వీరితో పాటు రావిర్యాల – జెన్నాయిగూడ రైతులు సైతం కేఎల్ఆర్ ను తుక్కుగూడ కార్యాలయంలో కలిశారు.

ుఉఎఅఅ అధికారులు, స్థానిక నాయకులతో చేర్చించి... ప్రభుత్వం తీసుకున్న భూములకు పరిహారం, గతంలో ఇచ్చిన పట్టాలు, అభివృద్ధిపై పేదలకు భరోసా ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో ఎవరైనా... ఇల్లీగల్ గా స్థలాలు పొందినా వారిని గుర్తించి లిస్ట్ నుంచి తొలగించాలని కేఎల్ఆర్ తెలిపారు. 20 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న జెన్నాయిగూడ భూనిర్వాసితులకు ఒకే చోట ప్లాటింగ్ చేసి ఇచ్చేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు. కందుకూరు మండలం 4 గ్రామాల్లో ఫార్మాలో భూములు కోల్పోయిన వారికి ప్లాట్లు – పరిహారం వచ్చేలా చూడాలని కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డికి సూచించారు. అందుకు సంబంధించిన లీగల్, ప్రభుత్వ పరమైన సమస్యలపై దృష్టి పెట్టి ఫార్మా రైతులకు అండగా ఉండాలని బొక్క జంగారెడ్డికి చెప్పారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన నియోజకవర్గం ప్రజలతో మమేకం అయ్యారు కేఎల్ఆర్. సమస్యలు లేని మహేశ్వరం కావాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.


# నూతన చట్టం న్యాయవాదుల మనుగడే ప్రశ్నార్ధకం

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే నూతన చట్టం వలన న్యాయవాదులకు నష్టంతో పాటు హక్కులు హరించేలా ఉన్నాయని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్ అభిప్రాయపడ్డాడు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో గురువారం కోర్టు ఆవరణలో జరిగిన న్యాయవాదుల నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కోర్టు, కక్షిదారులకు అనుసంధానంగా ఉండి కక్షిదారులకు సత్వరమే న్యాయ సాయం అందించటంలో న్యాయవాదులు పాత్ర కీలకమని చెప్పారు. అలాంటి వారి మనుగడే ప్రశ్నార్ధకంగా మారే విధంగా చట్టాలు రూపొందించేలా వ్యవహరించటం సమంజసం కాదన్నారు. తొలుత న్యాయవాదులు విధులను బహిష్కరించి కేంద్రం తీరుకు నిరసనగా కొద్దిసేపు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాటిబండ్ల రవి, కార్యదర్శి మన్నెం వెంకటేశ్వరావు, నాగూర్ బాబు న్యాయవాదులు పూజల వెంకట కోటయ్య, కళ్ళం వీర భాస్కర్ రెడ్డి బత్తుల ఆదినారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, చలువాది చిన్న సత్యనారాయణ, రాజవరపు శివ నాగేశ్వరావు, బి.ఎల్ చెన్నయ్య, దాసరి జ్ఞాన రాజ్ పాల్ చావలి బాలకోటయ్య, కె.ఎన్.వి.హరిబాబు, జూపల్లి శేషయ్య నరిశేటి వేణుగోపాల్, జొన్నలగడ్డ విజయ్ కుమార్, అన్నెం వెంకట కృష్ణా రెడ్డి, ఎం.వి. చలపతిరావు, షైక్ జానీ ఖాజావలి, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, బొక్క సంగీత రావు, గుజ్జర్లపూడి ఏసురత్నం, వడియాల పాపారావు పిల్లి సుధీర్, తవ్వ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే

**ఖమ్మం పెన్ పవర్:** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియ కొనసాగుతుంది. పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గంలో రెండు ప్రాంతాలను ఎంపిక చేశారు. మధిర నియోజకవర్గంలో చింతకాని మండలంలో సీతంపేట,మధిర పట్టణంలో 17 వ వార్డులో కుటుంబ సభ్యుల వివరణ ప్రక్రియ తహసీల్దార్ ల ఆధ్వర్యంలో కొనసాగుతుతుంది. కుటుంబ సభ్యుల అంగీకరం మేరకు అధికారులు ఫోటో తీస్తున్నారు. నేటి నుంచి ఏడో తారీకు వరకు ఈ సర్వే కొనసాగనుంది.

## వేములవాడ ఆలయంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు




**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తి పుణ్యావాచనం, అంకురార్పణ, కలశ స్థాపన, కలశ ప్రతిష్ట, గాయత్రి హవనం తదితర కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం శ్రీస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి లలితా సహస్రనామ సహిత చతుషష్టి పూజలను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. దేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ గోపురాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో, ఆలయ పరిసరాలను రంగు రంగు పూలతో అలంకరించారు. పది రోజులపాటు అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్ర గంట, కుష్మాండ, స్కంద మాత, కాత్యాయిని, కాళరాత్రి, మహాగౌరి, శ్రీ రాజరాజేశ్వరి సిద్ధిదా అవతార అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. దేవీ నవరాత్రి ఉత్సవాల ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జిత సేవలైన కళ్యాణం, కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్న పూజలను అధికారులు రద్దు చేశారు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు.

## ఐటీడీయే పరిధిలో వైద్య సేవలపై సమీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఐటీడీయే పరిధిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆద్వర్యం లో అందిస్తున్నా వైద్య సేవల బలోపేతం పై హైదరాబాదులోని దామోదర సంజీవయ్య భవన్ లోని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ భవనం లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఐటీడీయే పరిధిలోని ఉట్నూరు, భద్రాచలం, ఏటూరు నాగారం, మున్ననూరు లతో పాటు ఇతర జిల్లాలలో ఉన్న గిరిజనులకు, చెంచులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, గిరిజన శాఖ ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్ష లో అచ్చం పేట ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ, హెల్త్ సెక్రటరీ డా . క్రిస్టినా , గిరిజన శాఖ ముఖ్య కార్యదర్శి శరత్ , ఫ్యామిలీ హెల్త్ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ప్రజాఆరోగ్యశాఖ సంచాలకులు డా. రవీంద్రా నాయక్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్, ఐటీడీయే అధికారులు పాల్గొన్నారు.

## భవాని మాల ధారి విద్యార్థికి అనుమతి నిరాకరణ

### బజరంగ్ దళ్ ఆందోళన

**నరసాపురం పెన్ పవర్:** పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం లో భవాని మాల ధరించి స్కూలుకు వచ్చిన విద్యార్థిని రాయపేట ప్రాంతంలోని జె సికిలే స్కూల్ యజమాన్యం యూనిట్ పరీక్షలకు లోనికి అనుమతించకపోవడంతో స్కూలు వద్ద బజరంగ్ దళ్ విద్యార్థి బంధువులు ధర్నాకు దిగారు. తక్షణం విద్యార్థిని పరీక్షకు అనుమతించాలని ఆందోళన చేయటంతో స్కూల్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చివరికి యజమాన్యం విద్యార్థి బంధువులకు క్షమాపణ చెప్పి విద్యార్థిని పరీక్షకు అనుమతించడంతో బజరంగ్ దళ్ సభ్యులు విద్యార్థి బంధువులు ఆందోళన విరమించారు...

## ఆంజనేయస్వామి జెండా ఉత్సవంలో ఘర్షణ

### యువకులకు కత్తిపోట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు లో జరిగిన ఆంజనేయస్వామి జెండా ఉత్సవంలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కొన్ని జండాల వద్ద ఘర్షణల్లో ముగ్గురు యువకులపై కత్తులతో దాడి జరగడంతో గూడూరు లో కలకలం రేగింది. ఈ ఘర్షణలో యశ్వంత్ ,హరీష్ ,అబ్దుల్ అనే యువకులకు కత్తిపోట్లకు గురయ్యారు. పాత కక్షలే ఘర్షణలకు దారితీసి ఉండవచ్చని పోలీసులు వెల్లడించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు... ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తలుపులమ్మ తల్లికి యనమల పూజలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రముఖ పుణ్యక్షేత్రం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలిచే శ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారు లోవ దేవస్థానంలో శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు హజరయ్యారు. ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ తలుపులమ్మ లోవ దేవస్థానాన్ని టూరిజం గా మరియు అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే పార్కింగ్ ఇబ్బందిగా ఉందని తన దృష్టికి వచ్చిందని చుట్టుపక్కల రైతులతో మాట్లాడి పార్కింగ్ మెరుగుపరిచే విధంగా కృషి చేస్తానన్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకూడదని ఆదేశించారు.

## దుర్గమ్మకు రూ.2.50 కోట్ల కిరీటం

**హైదరాబాద్ పెన్ పవర్:** నవరాత్రుల వేళ విజయవాడ కనకదుర్గమ్మకు ఓ భక్తుడు రూ. 2.50 కోట్ల విలువైన కిరీటాన్ని సమర్పించారు. బంగారం, వజ్రాలతో దీనిని తయారు చేయించినట్లు పాలకమండలి సభ్యులు తెలిపారు. గురువారం నుంచి అమ్మవారు ఈ కిరీటాన్ని ధరించి భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. తొలిరోజున శ్రీబాలాత్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ సాక్షాత్కరించారు.

# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు

**రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్, పెన్ పవర్:** రాష్ట్రంలో ఆధార్ కార్డు వలె ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా గురువారం కరీంనగర్ నియోజకవర్గంలో తహేర్ కొండాపూర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.స్వయంగా తహేర్ కొండాపూర్ గ్రామంలో పలు నివాసాలకు వెళ్లి వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ నమోదు చేశారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యుల సంఖ్య గుర్తింపు ఫోటో తదితర వాటి వివరాలు సేకరణ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ డిజిటల్ కార్డుల ద్వారానే రేషన్ కార్డు ,హెల్త్ కార్డు , పింఛను , ప్రభుత్వ పథకాలన్నీ ప్రామాణికం కానున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ప్రారంభించారని తెలిపారు.రాష్ట్రం మొత్తం 119 నియోజకవర్గాల్లో 288 చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభం అయిందని,ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం కోసం ఒక గ్రామం , మున్సిపాలిటీ లో ఒక వార్డ్ పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేశారన్నారు.ఎంత మంది పౌరులున్న కుటుంబం పరంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వ సంకల్పం తీసుకుందని తెలిపారు.ఇందులో కుటుంబ ఆస్తుల వివరాలు ఆర్థిక లావాదేవీలు అడగరన్నారు.కుటుంబ సభ్యుల సంఖ్య ఒక గ్రూప్ ఫోటో లాంటి వివరాలు మాత్రమే అడుగుతారని తెలిపారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఇంట్లో నలుగురు పిల్లలు ఉండి పెళ్ళిళ్ళు అయి వారికి పిల్లలున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇస్తారని,ఈ కార్డు ఉంటే ప్రభుత్వ పథకాలు ఎక్కడైనా తీసుకోవచ్చు అని తెలిపారు.డిజిటల్ గుర్తింపు కార్డు ఫ్యామిలీ పెద్దగా మహిళా పేరు మీదనే వస్తుందన్నారు. గుర్తింపు కార్డు ద్వారానే ఇందిరమ్మ ఇళ్లు ,పింఛన్లు ప్రభుత్వ పథకాలు అన్ని డిజిటల్ కార్డు ద్వారానే వస్తాయని అన్నారు.కర్ణాటక హర్యానా లాంటి ప్రాంతాల్లో ఇప్పటికే ఈ డిజిటల్ కార్డులను అమలు చేస్తున్నారన్నారు.ఇప్పటికే అక్కడ మా అధికారులు అక్కడ పరిశీలించి అధ్యయనం చేశారని తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసింది ఇప్పటికే లక్షా ,లక్షా 50 వేలు ,2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తైందన్నారు.2 లక్షల పైన ఉన్న వారికి 2 లక్షల వరకు దసరా లోపు మాఫీ అవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారన్నారు.గత ప్రభుత్వం లో లక్ష రూపాయల రుణమాఫీ నాలుగు విడతలుగా చేశారు..మేము ఒకేసారి పూర్తి చేశామన్నారు.అర్హత ఉండి ఎక్కడైనా రుణమాఫీ కాకపోతే అధికారులకు వివరాలు ఇవ్వాలన్నారు.ఈ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ.కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో , ఎంపిడివో ,ఇతర అధికారులు,కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కుల వృత్తుల వారికి సాంకేతిక శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని కుల వృత్తుల వారికి సాంకేతిక శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తామని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గురువారం ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అధ్యక్షతన లోయర్ మానేరు డ్యాం లో 100 శాతం సబ్సిడీ తో చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.లోయర్ మానేరు డ్యాం లో గంగమ్మ తల్లికి పూజలు చేసి చేప పిల్లలను మంత్రి పొన్నం ప్రభాకర్ విడుదల చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కొంత జాప్యం జరిగినా మాట వాస్తవమేనని,గత కొద్ది సంవత్సరాలుగా చేప పిల్లలు పంపిణీ చేసిన వారికి బకాయిలు చెల్లించాల్సి ఉండేది,పరస్పర ఫిర్యాదులు విచారణ జరుగుతుండడం పాత బకాయిలు న్యాయ బద్ధంగా రావాల్సినవి ఇప్పించడం,ఇప్పుడు సప్లై చేసిన వారికి కూడా బిల్లులు త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి చెప్పడంతోనే ఈరోజు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి పట్టుదలతో కుల వృత్తులు ఉపాధి పొందాలని ఆయన కృషి వల్ల ఈరోజు చేప పిల్లల విడుదల కార్యక్రమం ప్రారంభం అయిందన్నారు.చేప పిల్లలు తింటే ఆరోగ్యానికి మంచిదని,చేప పిల్లలు ఎంత ఉత్పత్తి జరిగితే అంత మత్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు.తెలంగాణలో మొన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బడ్జెట్ సమావేశాలో రివ్యూ చేస్తుంటే చెల్లించాల్సిన బిల్లులు 40 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు.75 వేల కోట్ల పనులు సంక్షన్ చేసి పెండింగ్ పెట్టారు.బలహీన వర్గాల శాఖ మంత్రిగా కమిషనర్ గారికి విజ్ఞప్తి చేశా,ప్రిన్సిపల్ సెక్రటరీ సవ్యసాచి ,ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ముఖ్యమంత్రి తో మాట్లాడిన శాఖ తనవద్ద ఉన్నప్పటికీ చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో పాల్గొనాలని సూచించారు.మానేరు లో 30 లక్షల చేప పిల్లలు కాదు 60 లక్షల చేప పిల్లల కేపసిటీ ఉందన్నారు.ఈ ప్రాంతంలో చేప పిల్లల ఉత్పత్తి లో కరీంనగర్ ఉత్తర తెలంగాణ లోనే పెద్దది అని పేర్కొన్నారు.హుస్నాబాద్ లో అన్ని చెరువుల్లో కూడా చేప పిల్లలు పంపిణీ కి మూడు జిల్లాల అధికారులతో మాట్లాడి ఉపాధి కల్పించేలా చేస్తున్నామన్నారు.మోపెడ్ వాహనాలు ,ఐకెపి సంఘాల ద్వారా మార్కెటింగ్ కోసం ఆటో లు ఇస్తున్నారన్నారు. మొన్ననే కుల వృత్తులు మేదావులను పిలిచి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని చెరువుల్లో చేప పిల్లలు వేస్తున్నాం,కొనుగోలు కు సంబంధించిన ప్రక్రియ కూడా చేపడతాం,పాత బకాయిలు చెల్లించే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారన్నారు.చేప పిల్లల ఉత్పత్తి చేసి ఉపాధి పెంచుకోండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. కోల్డ్ స్టోరేజ్ లు పెట్టుకుంటామంటే సబ్సిడీ ద్వారా పెట్టుకోవచ్చు.. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఫిష్ ఎక్స్పోర్ట్ కూడా చేసుకోవచ్చు అన్నారు.కరీంగనర్ చేప అంటే అక్కడ కూడా ఇష్టంగా తినేలా మన ఉత్పత్తి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ సునీల్ రావు, ఫిషరీస్ కమిషనర్ ప్రియాంక ఆలా,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మత్య పారిశ్రామిక సంఘం జిల్లా చైర్మన్ పిట్టల రవీందర్,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నేత వెలిచాల రాజేందర్ రావు , కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ,హుజురాబాద్ ఇన్చార్జి వొడితల ప్రణవ్, కార్పొరేటర్లు ,పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.